Crime Mirror
QR Code

https://epaper.
crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
29-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:12
సంచిక: 354

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# నిర్ణయాలన్నీ కేసీఆర్‌వే

## కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల స్థలాల ఎంపిక ఆయనదే

నీటిని నిల్వ చేయాలన్నదీ మాజీ ముఖ్యమంత్రే.. హై పవర్ కమిటీ సమావేశాల్లోనే నిర్ణయాలు

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌తో మాజీ ఈఎన్సీ.. సంబంధిత పత్రాలు అందజేసిన నల్లా వెంకటేశ్వర్లు

అంచనాలు, సవరణలకూ కేసీఆరే ఆమోదం తెలిపారని వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 28 : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్మించడానికి స్థలాలను ఎంపిక చేయడంబీ బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడంబీ ఆ నిల్వలను పెంచడం వంటి కీలక నిర్ణయాలన్నిటినీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆరే తీసుకున్నారని రామగుండం మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ మేరకు తగిన ఆధారాలనుబీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన సమావేశ పత్రాలను జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌కు సమర్పించారు. కాళేశ్వరం బ్యారేజీలపై విచారణలో భాగంగా సోమవారం ఆయన మరోసారి కమిషన్ ఎదుట క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరయ్యారు.

- మిగతా 2వ పేజీలో

# సీడీఎంఏగా శ్రీదేవి.. హరీశ్‌కు ఐఅండ్‌పీఆర్

11 మంది ఐఏఎస్‌లను బదిలీ చేసిన ప్రభుత్వం.. ఇద్దరికి అదనపు బాధ్యతలు

రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి.. నల్లగొండ కలెక్టర్‌గా త్రిపాఠీ

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల కమిషనర్‌గా శశాంక

నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మేడ్చల్ జెడ్పీసీఈవో దిలీప్‌కుమార్

ఇద్దరు ఐఎఫ్ఎస్ అధికారులు కూడా బదిలీ




హైదరాబాద్: రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రస్థాయి కమిషనర్లు, డైరె క్టర్లు, జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ జాబి తాలో ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు ఐఎఫ్ఎస్ అధికా రులను కూడా ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ టి.కె. శ్రీదేవిని మళ్లీ పుర పాలక శాఖకు పంపారు. ఆమెను కమిషనర్ అండ్ డైరె క్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ)గా బదిలీ చేస్తు న్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మిగతా 2లో



# 2028లో నియోజకవర్గ పునర్విభజన


వచ్చే ఏడాది జనగణన.. సెన్సస్‌కు 31 ప్రశ్నల జాబితా ఇప్పటికే సిద్ధం

2026లో జనాభా లెక్కల ప్రకటన.. కులగణనపై నిర్ణయం తీసుకోని కేంద్రం

2లో

# వీసా లేకుండా రష్యా ప్రయాణం

త్వరలో అందుబాటులోకి



# హైకోర్టు జడ్జీలుగా ముగ్గురు ప్రమాణం

హైకోర్టు న్యాయమూర్తులుగా.. మహేశ్వరరావు, చంద్ర ధనశేఖర్, గుణరంజన్ ప్రమాణం



అమరావతి: రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయుమూర్తులుగా కుంచం మహేశ్వరరావు, తూటా చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్‌లు సోముువారం ప్రమాణం చేశారు. మొదటి కోర్టు హాలులో జరిగిన కార్యక్రమంలో ఈ ముగ్గురితో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అంతకుముందు.. హైకోర్టు రిజిస్ట్రార్ జనురల్ వై. లక్ష్మణరావు ఈ ముగ్గురు నియాుముకానికి సయిబంధించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీుచేసిన ఉత్తర్వులను చదవి వినిపించారు. అనంతరం సీజే వారితో ప్రమాుణం చేయించారు. ఆ తర్వాత సీజే ఒక్కొుక్కరికీ రాష్ట్రపతి జారీుచేసిన ఉత్తర్వులను అందచేుశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయముూర్తులు, అలుహాబాద్ హైుకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దొనడి రమేష్, విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ చల్లా కోదండరాం, జస్టిస్ మంతోజు గంగారావు, ప్రమాుణం

మిగతా 2లో



# ఈవీల తయారీకి అనంత అనుకూలం

పరిశ్రమలకు సంపూర్ణ సహకారం

ఏపీకి రండి.. పెట్టుబడులు పెట్టండి

టెస్లా కంపెనీకి మంత్రి లోకేశ్ ఆహ్వానం

టెస్లా సీఎఫ్ఓ వైభవ్, పెరోట్ ఛైర్మన్‌తో భేటీ

స్మార్ట్ సిటీలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని పిలుపు

2లో

# ఎమ్మార్పీ ఉల్లంఘనకు 5 లక్షల జరిమానా




రెండోసారి చేస్తే.. లైసెన్స్ రద్దు

బెల్టు షాపులు పెట్టినా అవే చర్యలు

మద్యం వ్యాపారంపై సీఎం ఆదేశాలు

పక్క రాష్ట్రాలకు ఇసుక వెళ్లకూడదు: బాబు

అమరావతి: 'ఎమ్మార్పీకి మించి మద్యం విక్రయిస్తే రూ.5 లక్షలు జరిమానా విధించా లి. రెండోసారి ఉల్లంఘనకు పాల్పడితే లైసెన్స్ రద్దు చేయా లి' అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.



# తెలంగాణ సచివాలయం వద్ద భారీ భద్రత

హైదరాబాద్: 'ఛలో సచివాలయం'కు బెటాలియన్ కానిస్టేబుల్స్ పిలుపునివ్వడంతో సచివాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. సచివాలయం వద్ద భారీ భద్రత ఏర్పాటు చేసి బెటాలియన్

2లో

# హైకోర్టు జడ్జీలుగా ముగ్గురు ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

చేసిన న్యాయమూర్తుల కుటుంబ సభ్యులు, అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు ఏజీ ఇవన సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ (డీఎస్‌జీ) పసల పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కలిగినీడి చిదంబరం, హైకోర్టు రిజిస్ట్రార్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.ప్రమాణం అనంతరం జస్టిస్ ధనశేఖర్ సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ గుహనాథన్ నరేందర్‌తో కలిసి కేసులను విచారించారు. జస్టిస్ మహేశ్వరరావు, జస్టిస్ గుణరంజన్‌లు సింగిల్ జడ్జీలుగా కేసులను విచారించారు. ప్రమాణం సందర్భంగా న్యాయవాదులు, శ్రేయోభిలాషులు వీరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముగ్గురితో హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. మరో 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను న్యాయాధికారులు, న్యాయవాదులతో భర్తీచేసేందుకు జనవరిలో చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

# నిర్ణయాలన్నీ కేసీఆర్‌వే

(మొదటి పేజీ తరువాయి)

ఇంతకుముందు కమిషన్ అడిగిన 16 ప్రశ్నలకు సంబంధించి తాను ఇచ్చిన జవాబులకు అనుగుణంగా సంబంధిత పత్రాలను అందజేశారు. డీపీఆర్ తయారీ బాధ్యతను వ్యాప్కోస్‌కు అప్పగించాలని ఆదేశించింది ఎవరు? ఆ డీపీఆర్‌లకు ఎవరు ఆమోదం తెలిపారు!? బ్యారేజీలను ఫలానా ప్రాంతాల్లోనే కట్టాలని ఆదేశాలు ఇచ్చింది ఎవరు? అని కమిషన్ గత విచారణలో ప్రశ్నించగా.. మాజీ సీఎం కేసీఆరేనని చెప్పిన ఆయన.. ఇప్పుడు అందుకు సంబంధించిన పత్రాలను అందించారు. అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాలతోనే హై పవర్ కమిటీ (హెచ్‌పీసీ) ఏర్పాటైందని, ఆ కమిటీ సమావేశంలోనే ఫలానా ప్రాంతాల్లో బ్యారేజీలు కట్టాలంటూ నిర్ణయం తీసుకున్నారని చెబుతూ.. హెచ్‌పీసీ సమావేశం తాలూకు మినిట్స్‌ను అందించారు. అలాగే, బ్యారేజీల వ్యయ అంచనాలకు, సవరణ అంచనాలకు ఎవరు ఆమోదం తెలిపారని కమిషన్ అడగ్గా.. కేసీఆరేనంటూ పత్రాలు సమర్పించారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలని, ఆ నీటి నిల్వలను కొనసాగించాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రభుత్వాధినేత అంటూ కేసీఆర్ పేరు ఎత్తకుండా జవాబు ఇచ్చారు. బ్యారేజీల్లో సీకెంట్ పైల్స్ వినియోగించాలని చెప్పిందెవరని కమిషన్ ప్రశ్నించగా.. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) సిఫారసు చేసిందంటూ ఆధారాలను అందించారు. మూడు బ్యారేజీల జియో టెక్నికల్ పరీక్షలకు సంబంధించి 14 వాల్యూమ్‌ల నివేదికలను సమర్పించారు. బ్యారేజీల వద్ద టెయిల్ వాటర్ లేకపోవడం కూడా మేడిగడ్డలో బ్లాక్%–%7 కుంగుబాటుకు కారణమని, పిల్లర్లు 18, 19, 20 దెబ్బతినడానికి ప్రధాన కారణమని గుర్తు చేశారు. బ్యారేజీల్లో 2డీ, 3డీ అధ్యయనాలు మళ్లీమళ్లీ చేయాల్సి వచ్చిందా? అని కమిషన్ ప్రశ్నించగా.. అవునని బదులిస్తూ సంబంధిత పత్రాలనూ అందించారు. 3 బ్యారేజీల్లో ఐఎస్ కోడ్ 7349:2012లోని క్లాజులన్నీ పాటించారా అని కమిషన్ ప్రశ్నించగా.. అమలు చేశామని చెప్పారు. బ్యారేజీలు దెబ్బతిన్న తర్వాత వాటిని పరిశీలించి, మరమ్మతులు చేయాలని ఆదేశాలు ఇచ్చారా అని ఆరా తీయగా.. ఇచ్చానని వెంకటేశ్వర్లు తెలిపారు.

### డిజైన్ల లోపం, ఓ అండ్ ఎం వైఫల్యమే కారణం

మేడిగడ్డలోని బ్లాక్–7 కుంగుబాటు, పలు పిల్లర్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీలకు డి జైన్ల ప్రకారం నిర్మాణం చేయకపోవడం, 2019 వరదల తర్వాత బ్యారేజీల దిగువ, ఎగువ భాగాల్లో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులు చేయకపోవడమే కారణమని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం కమిషన్‌కు నివేదిక అందించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు సహాయంగా నిపుణుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విష యం తెలిసిందే. రికార్డులను, బ్యారేజీలను పరిశీలించి ఆ కమిటీ సోమవారం తన నివేదికను కమిషన్‌కు సమర్పించింది. వరద ప్రవాహానికి అనుగుణంగా డి జైన్ జరగలేదని, డిజైన్ ఒక విధంగా ఇస్తే.. నిర్మాణం మరో విధంగా జరిగిందని, నీటిని మళ్లించడానికే బ్యారేజీలను నిర్మించారని, కానీ, నీటిని మళ్లించకుండా దీర్ఘకాలం నిల్వ చేయడంతో ఇసుక మైనింగ్ జరిగి బ్లాకు కుంగిందని వివరించింది. సీకెంట్ పైల్స్ సక్రమంగా వేయకపోవడం కూడా బ్యారేజీల వైఫల్యానికి కారణమని నివేదించినట్లు సమాచారం. ఇక ఈ దఫా క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. మంగళవారం కమిషన్ కార్యాలయానికి వచ్చిన అనంతరం సాయంత్రం జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కోల్‌కతాకు తిరిగి వెళ్లనున్నారు. తదుపరి విచారణ నవంబరులో ప్రారంభం కానుంది.

# సీడీఎంఏగా శ్రీదేవి.. హరీశ్‌కు ఐఅండ్‌పీఆర్

ప్రస్తుతం సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐఅండ్‌పీఆర్) స్పెషల్ కమిషనర్‌గా ఉన్న ఎం. హనుమంతరావును యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ఐఅండ్‌పీఆర్ బాధ్యతలను రెవెన్యూ జాయింట్ సెక్ర టరీ ఎస్.హరీశ్‌కు అప్పగించారు. ఆయనను ఐఅండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా బది లీ చేసినప్పటికీ రెవెన్యూ శాఖ జాయింట్ సెక్రటరీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో వెల్లడించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సి.నారాయణరెడ్డిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న శశాంకకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. కాగా సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా నియమితులైన ఎస్.హరీశ్ సోమవారం ఆన్‌లైన్‌లో బాధ్యతలు స్వీకరించారు.

# వీసా లేకుండా రష్యా ప్రయాణం

మాస్కో, అక్టోబర్ 28: భారతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు రష్యా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగంగా వీసా నిబంధనలను సడలించడంపై ఈ ఏడాది జూన్‌లో భారత్‌తో చర్చలు జరిపింది. ఇందుకు సంబంధించిన ద్వైపాక్షిక ఒప్పందం పురోగమన దశలో ఉన్నదని, దీంతో వచ్చే ఏడాది స్ప్రింగ్ సీజన్ (వసంత కాలం) నాటికి భారతీయులకు వీసా రహిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి రావొచ్చని మాస్కో సిటీ టూరిజం కమిటీ చైర్మన్ యెవ్‌గెనీ కొజ్లోవ్ వెల్లడించినట్టు 'ఎకనమిక్ టైమ్స్' పత్రిక పేర్కొన్నది. రష్యా వెళ్లే భారతీయులకు నిరుడు ఆగస్టు 1 నుంచి ఈ–వీసాలు లభిస్తున్నాయి. వీటి జారీకి 4 రోజుల సమయం పడుతున్నది.

### జమ్ములో ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రదాడి బీ ముష్కరుల్లో ఒకరు హతం

న్యూఢిల్లీ: భారత్‌లోకి చొరబడేందుకు ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను భద్రతా బలగాలు వమ్ము చేశాయి. సోమవారం తెల్లవారుజామున జమ్ము అఖ్నూర్ సెక్టార్‌లో ఉగ్రవాదులు ఆర్మీ కాన్వాయ్‌పై దాడికి తెగబడ్డారు. వాహనశ్రేణిలోని అంబులెన్స్‌ను టార్గెట్ చేశారు. భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో ఒక ఉగ్రవాది హతమయ్యాడు. 'మరో ఇద్దరు ఉగ్రవాదులు దట్టమైన అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. జమ్ము నగరానికి 85 కిలోమీటర్ల దూరంలో అ ఖ్నూర్ సెక్టార్‌లోని బట్టాల్ ప్రాం తంలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.

# ఈవీల తయారీకి అనంత అనుకూలం

అమరావతి, అక్టోబరు 28 : ఎలక్ట్రానిక్ వెహికల్స్(ఈవీ) పరిశ్రమకు అనంతపురం జిల్లా వ్యూహాత్మక ప్రదేశమని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాలని దిగ్గజ సంస్థ టెస్లాను ఐటీ, మానవవనరుల శాఖ మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన సోమవారం పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆస్టిన్ నగరంలోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని లోకేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఈవీల తయారీ రంగంలో దిగ్గజ సంస్థగా ఉన్న టెస్లా చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్(సీఎఫఓ) వైభవ్ తనేజాతో భేటీ అయ్యారు. టెస్లా తన యూనిట్‌ను ఏపీలో స్థాపించే అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలు, అమరావతి నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై మంత్రి వివరించారు. ఈవీ తయారీ, బ్యాటరీ ఉత్పత్తుల యూనిట్ల స్థాపనకు అనంతపురం వ్యూహాత్మక కేంద్రమని

(మిగతా 2వ పేజీలో)

వెల్లడించారు. బెంగళూరు, చెన్నై నగరాలకు సమీపంలో ఉన్న ఈ జిల్లా పెట్టుబడులు పెట్టేందుకు అనువైన ప్రదేశమని తెలిపారు.

### రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం

రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నామని, పెట్టుబడులతో రావాలని లోకేశ్ ఆహ్వానించారు. 2029 నాటికి ఏపీలో 72 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తనేజాకు వివరించారు. ఈ లక్ష్య సాధనలో టెస్లా భాగస్వామి కావాలని ఆహ్వానించారు. కియా, హీరో మోటార్స్ వంటి కంపెనీలను చంద్రబాబు రాష్ట్రానికి తీసుకొచ్చారని, ఇప్పుడు ఈవీల తయారీ, రెన్యువబుల్, గ్రీన్ ఎనర్జీ రంగాలపై దృష్టి సారించారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సౌరశక్తి నిల్వ వ్యవస్థలు, ముఖ్యంగా స్మార్ట్ సిటీలు, సోలార్ ప్యానల్స్ ఏర్పాటు ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని టెస్లాను ఆహ్వానించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ల అమలులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ పార్కులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంట సీఎంఓ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, సాయికాంత్‌వర్మ ఉన్నారు.

### ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టండి

పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తో డల్లాస్‌లో లోకేశ్ భేటీ అయ్యారు. రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, డేటా సెంటర్, ఎనర్జీ రంగాల్లో భిన్నమైన పోర్ట్‌పోలియోలను పెరోట్ నిర్వహిస్తున్నారు. పబ్లిక్ ప్రైవేటు ప్రాజెక్టుల్లో భాగస్వామిగా ఉన్నారు. రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, ఏవియేషన్స్ రంగాల్లో పెరోట్ రూపొందించిన వెంచర్లు అమెరికా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపాయి. ఇన్నోవేటివ్ రియల్ ఎస్టేట్, పబ్లిక్–ప్రైవేటు ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని, ఏపీలో పెట్టుబడులు పెట్టాలని పెరోట్‌ను లోకేశ్ కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాజెక్టులు టెక్సాస్ తరహాలోనే ఏపీలోనూ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయల కల్పన రంగంలో పెట్టుబడులకు అనువైన వాతారణం ఉందని, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులు, పట్టణాల అభివృద్ధిలో సహకారం అందించాలని కోరారు. విశాఖలో ఏవియేషన్ వర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని, ఏరోస్పేస్ టెక్నాలజీలో ఏపీ ఆకాంక్షలు నెరవేర్చడం, ఏవియేషన్ హబ్ ఏర్పాటులో సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించాలన్నారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ ఉందన్నారు. హైవేలు, పోర్టులు, పట్టణాభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలు పరిశీలించాలని పెరోట్‌ను లోకేశ్ కోరారు.

# 2028లో నియోజకవర్గ పునర్విభజన

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: దేశంలో జనగణన నిర్వహించేందుకు ఎట్టకేలకు అడుగులు పడుతున్నాయి. వచ్చే ఏడాది ఆరంభంలో జనాభా లెక్కల సేకరణ మొదలు కానున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. జనగణనతో పాటు జాతీయ జనాభా రిజిస్టర్(ఎన్‌పీఆర్)ను అప్‌డేట్ చేయనున్నట్టు, ఈ డాటాను 2026లో ప్రకటించనున్నట్టు పేర్కొన్నాయి. అయితే, ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. జనాభా లెక్కల సేకరణలో భాగంగా దేశప్రజలను అడిగేందుకు రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషన్ కార్యాలయం 31 ప్రశ్నలు సిద్ధం చేసినట్టు సమాచారం. గతంలో అడిగినట్టుగా కుటుంబ పెద్ద లేదా సభ్యులు ఎస్సీ లేదా ఎస్టీ వర్గానికి చెందిన వారా? అనే ప్రశ్న సైతం ఇందులో ఉన్నట్టు తెలుస్తున్నది. కాగాదేశంలో అన్ని కులాల జనాభాను లెక్కించేందుకు జనగణనతో పాటు కులగణన సైతం చేపట్టనున్నారా అనే విషయమై ఇంకా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని తెలుస్తున్నది.

జనగణన పూర్తయిన తర్వాత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని, 2028 నాటికి ఈ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. అయితే, కొత్త జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాల లోక్‌సభ స్థానాల సంఖ్యను నిర్ణయిస్తారా అనేది తేలాల్సి ఉంది. ఇలా చేస్తే దేశ ప్రయోజనాల దృష్ట్యా జనాభా నియంత్రణ పద్ధతులను సమర్థంగా పాటిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇక్కడ సీట్ల సంఖ్య తగ్గిపోయి ఉత్తరాది రాష్ట్రాల్లో గణనీయంగా పెరుగుతుందని ఇప్పటికే ఇక్కడి నేతలు వాపోతున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి 2026లోనే నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నప్పటికీ, 2029లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల ముందు పునర్విభజన చేపట్టాలని కేంద్రం నిర్ణయించటం గమనార్హం.

### కులగణనపై స్పష్టత ఇవ్వండి: కాంగ్రెస్

జనగణనలో భాగంగా అన్ని కులగణన కూడా చేస్తారా అనేది స్పష్టత ఇవ్వాలని, ఇందుకు గానూ అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. 'రెండు కీలక అంశాలపై స్పష్టత రాలేదు. ఎస్సీ, ఎస్టీ జనాభా సంఖ్యను గుర్తించడంతో పాటు అన్ని కులాల సంఖ్యను కూడా లెక్కిస్తారా? జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాల లోక్‌సభ సీట్ల సంఖ్యను నిర్ణయిస్తారా?' అని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ప్రశ్నించారు.

### మారనున్న జనగణన సైకిల్

దేశంలో తొలిసారి 1872లో జనగణన జరిగింది. స్వాత ంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుంచి ప్రతి పదేండ్లకు ఒకసారి జనగణన జరుగుతున్నది. చివరగా 2011లో నిర్వహించారు. 2021లో జనాభా లెక్కల సేకరణ జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎట్టకేలకు ఈ ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. అయితే, ఇక నుంచి జనగణన సైకిల్‌ను కూడా మార్చనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. వచ్చేసారి జనాభా లెక్కింపు 2035, ఆ తర్వాత 2045లో జరుగుతుందని, భవిష్యత్తులో ఇలానే ప్రతి పదేండ్లకు ఒకసారి చేపట్టనున్నట్టు వెల్లడించాయి.

# ఎమ్మార్పీ ఉల్లంఘనకు 5 లక్షల జరిమానా

సోమవారం సచివాలయంలో మద్యం, ఇసుకపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. 'బెల్టు షాపులు ఎక్కడా ఉండకూడదు. బెల్టులకు మద్యం సరఫరా చేసే లైసెన్సీలకు మొదటిసారి రూ.5 లక్షలు జరిమానా విధించాలి. రెండోసారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలి. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ పై కఠినంగా వ్యవహరించాలి. ప్రతి మద్యం షాపులో సీసీ కెమేరాలు ఉండాలి. ఫిర్యాదుల కోసం ఒక టోల్ ఫ్రీ నంబ రు ఏర్పాటు చేయాలి. షాపులో ధరల పట్టిక ప్రదర్శించాలి. అలాగే ఇసుక పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ ఇసుక వెళ్లకూడదు. ఇసుకలో ఎక్కడైనా అక్రమాలు జరిగితే సంబంధి త అధికారులే తొలి బాధ్యులు అవుతారు' అని అన్నారు.

### తెలంగాణ సచివాలయం వద్ద భారీ భద్రత

కానిస్టేబుల్స్ నిరసనను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఒకే పోలీస్ వ్యవస్థ( ఏక్ పోలీస్ వ్యవస్థ) కోసం బెటాలియన్ కానిస్టేబుల్స్ పట్టుబడుతుండగా గతంలో ఉన్న నిబంధనలే వర్తిస్తాయని పోలీస్ శాఖ చెబుతోంది. ఈ నేపథ్యంలో బెటాలియన్ కానిస్టేబుల్స్ నిరసన ఉధృతం చేయాలని భావిస్తున్నారు. దీనిలో భాగంగా ఈరోజు(సోమవారం) ఛలో సచివాలయంకు పిలుపునిచ్చారు.



# 2 రోజుల సమయం ఇవ్వండి

**ఆలోపు రాజ్ పాకాల పోలీసుల ఎదుట హాజరు కావాలి.. విచారణకు సహకరించకపోతే చర్యలు తీసుకోవచ్చు: హైకోర్టు**

**ఫాంహౌస్ కేసులో ఆదేశాలు కేటీఆర్ బావమరిదిని కాబట్టే టార్గెట్ చేశారు: రాజ్ పాకాల**

**సహకరించకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చు.. జన్వాడ ఫాంహౌస్ పార్టీ కేసులో హైకోర్టు ఆదేశాలు**

హైదరాబాద్, అక్టోబరు 28 : జన్వాడ ఫాంహౌస్ పార్టీ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ పాకాలకు హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో పోలీసుల ఎదుట హాజరయ్యేందుకు రాజ్ పాకాల అలియాస్ పాకాల రాజేంద్రప్రసాద్‌కు న్యాయస్థానం రెండు రోజుల సమయం ఇచ్చింది. రెండు రోజుల తర్వాత పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది. పోలీసుల ఎదుట హాజరై కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు అందజేసి దర్యాప్తునకు సహకరించాలని తెలిపింది. ఫాంహౌస్ పార్టీ కేసులో పోలీసులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, తన వ్యక్తిగత స్వేచ్ఛలో జోక్యం చేసుకోకుండా అడ్డుకోవాలని, బీఎన్ఎసఎస సెక్షన్ 35 ప్రకారం ముందస్తు నోటీసు ఇచ్చేలా ఆదేశించాలని, కేసు దర్యాప్తుపై స్టే విధించాలని కోరుతూ రాజ్ పాకాల హైకోర్టులో లంచ్ మోషన్ రూపంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మయూర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. "కేటీఆర్ కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకున్నారు. పిటిషనర్ కేటీఆర్ బావమరిది కాబట్టి రాజకీయ కక్ష సాధింపు, దురుద్దేశంతో తప్పుడు కేసులో ఇరికించి వేధించాలని చూస్తున్నారు. ఇంట్లో జరిగే వేడుకలపై దాడులు చేస్తారా? అక్కడ ఉండే ఉద్యోగికి పాజిటివ్ వస్తే పిటిషనర్‌ను ఎలా నిందితుడిగా చేరుస్తారు? నూతన గృహప్రవేశం సందర్భంగా వేడుకలు చేసుకోరా? ఉదయం 9.30 గంటలకు నోటీసు ఇచ్చి 11



గంటలకు హాజరు కావాలంటే ఎలా? ఇటీవల ఒక మంత్రి కేటీఆర్‌పై తీవ్ర పదజాలంతో పరువునష్టం కలిగేలా వ్యాఖ్యలు చేశారు. మరో మంత్రి దీపావళిలోపు రాజకీయ బాంబులు పేలతాయని వ్యాఖ్యానించారు. రాజకీయ కక్షలో భాగంగానే గృహప్రవేశ వేడుకలపై దాడులు చేశారు.





క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# బిజినెస్

3

మంగళవారం
29-10-2024



## 'హైపర్ లూప్'పై పరిశోధన ఐఐటీ తయ్యూరు వేదిక

చెన్నై: రవాణా వ్యవస్థలో అతి వేగంగా దూసుకెళ్లే హైపర్ లూప్ టెక్నాలజీ రైలు సేవల మీద ఐఐటీ తయ్యూరు క్యాంపస్‌లో విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. చెన్నై మెట్రో రైలు, ఐఐటీ సంయుక్తంగా ఈ పరిశోధన మీద దృష్టి పెట్టింది. ఇది విజయవంతమైతే చెన్నై విమానాశ్రయం నుంచి కొత్తగా నిర్మించబోతున్న పరందూరుకు 15 నిమిషాల వ్యవధిలో దూసుకెళ్లే అవకాశం ఉంది. చెన్నైకు ప్రత్యామ్నాయంగా కాంచీపురం పరిధిలోని పరందూరులో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అదే సమయంలో చెన్నై విమానాశ్రయం నుంచి పరందూరు వైపుగా మెట్రో సేవలకు సైతం ముందుగానే ఏర్పాట్లు చేస్తున్నారు.

## కార్లపై పండుగ డిస్కౌంట్.. 3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు



న్యూఢిల్లీ,: పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమ వద్దవున్న స్టాక్స్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

**టాటా నెక్సాన్**

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

**నిస్సాన్ మ్యాగ్నెట్**

నిస్సాన్ మ్యాగ్నెట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

**మారుతి గ్రాండ్ విటారా**

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

**కియా సెల్టోస్**

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్సేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 -20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

టాటా సఫారి

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49-27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

**ఎంజీ హెక్టార్**

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.43.16 లక్షలకు దిగొచ్చింది.

**మారుతి జిమ్నీ**

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

**మహీంద్రా ఎక్స్‌యూవీ 400**

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.




## జియో దివాళి ధమాకా

హైదరాబాద్, అక్టోబర్ 26: టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తోపాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

## విదేశాల నుంచి కూడా స్విగ్గీలో ఆర్డర్లు

### ఇంటర్నేషనల్ లాగిన్ ఫీచర్ ప్రారంభించిన కంపెనీ

న్యూఢిల్లీ: విదేశాల్లో నివసిస్తున్న వారు భారత్‌లో తమ వారి కోసం ఫుడ్ ఆర్డర్ చేసేందుకు వీలుగా స్విగ్గి కొత్త ఫీచర్‌ను ఆవిష్కరించింది. 'ఇంటర్నేషనల్ లాగిన్'ను ప్రవేశపెట్టింది. అమెరికా, కెనడా, జర్మనీ, బ్రిటన్, కెనడా తదితర దేశాల్లో నివసిస్తునవారికి ఇది అందుబాటులో ఉంటుంది. అంతర్జాతీయ యూజర్లు ఇక్కడి వారి కోసం ఫుడ్ ఆర్డర్ చేసేందుకు, స్విగ్గిలో భాగమైన క్విక్ కామర్స్ ప్లాట్‌ఫాం ఇన్‌స్టామార్ట్‌లో షాపింగ్ చేసేందుకు, డైన్‌అవుట్ ద్వారా హోటల్స్‌లో టేబుల్స్‌ను బుక్ చేసుకునేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డులు లేదా అందుబాటులో ఉన్న యూపీఐ ఆప్షన్ల ద్వారా చెల్లించవచ్చని స్విగ్గీ సహ వ్యవస్థాపకుడు ఫణి కిషన్ తెలిపారు.




## బీమాలోకి మరిన్ని కంపెనీలు రావాలి

### ఐఆర్‌డీఏఐ చైర్మన్ పాండా



ముంబై: ఇన్సూరెన్స్‌లో ఎదిగేందుకు గణనీయంగా అవకాశాలున్న నేపథ్యంలో మరిన్ని దిగ్గజ సంస్థలు ఈ రంగంలోకి రావాలని బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ ఐఆర్‌డీఏఐ చైర్మన్ దేబశీష్ పాండా సూచించారు. కొత్త సంస్థలు మార్కెట్లో ప్రవేశించేందుకు వీలుగా నిబంధనలను కూడా సరళతరం చేశామని సీఐఐ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా తెలిపారు. "మేమైతే అనుమతుల ప్రక్రియను వేగవంతం చేశాం. కంపెనీలే మరింత సమయం కోరుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. కన్సాలిడేషన్ కన్నా మార్కెట్లో మరిన్ని సంస్థలు వచ్చేలా చూసేందుకే ఐఆర్‌డీఏఐ ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. భారత బీమా రంగంలో అవకాశాలను గ్లోబల్ ఇన్వెస్టర్లకు వివరించేందుకు ఇటీవలే జపాన్, యూరప్, అమెరికాలో రోడ్‌షోలు నిర్వహించామని వెల్లడించారు. మరోవైపు, స్టాక్ మార్కెట్లలో లిస్టయ్యేలా మరిన్ని సంస్థలను ఐఆర్‌డీఏఐ ప్రోత్సహిస్తోందని పాండా చెప్పారు. దీనితో పారదర్శకత పెరుగుతుందని, అంతిమంగా షేర్‌హోల్డర్లు అలాగే పరిశ్రమకు ప్రయోజనం చేకూరగలదని పేర్కొన్నారు. దేశీయంగా 140 కోట్ల మంది పైగా జనాభా ఉన్న నేపథ్యంలో మొత్తం బీమా సంస్థలు డెబ్భైకి పైగా ఉన్నా .. ఇంకా వ్యాపార అవకాశాలు ఎక్కువే ఉన్నాయని పాండా చెప్పారు. జీఎస్‌టీ తగ్గింపు వార్తలపై నేరుగా ఎటువంటి వ్యాఖ్యలు చేయనప్పటికీ బీమా పాలసీలు అందరికీ అందుబాటు స్థాయిలో ఉండేలా చూడాలనేదే ఐఆర్‌డీఏఐ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అయితే, పన్నుల తగ్గింపు ఒక్కటే దీనికి పరిష్కారం కాదని తెలిపారు.

## బీఎఫ్‌ఎస్‌ఐలో జోరుగా నియామకాలు

### రుణాలకు పెరుగుతున్న డిమాండ్ కారణం ..టీమ్‌లీజ్ నివేదిక



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: పండుగ సీజన్ నేపథ్యంలో ఆర్థిక లావాదేవీలు, కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతున్నాయి. గడిచిన నాలుగు నెలలుగా వ్యక్తిగత రుణాలతో పాటు టూవీలర్లు, కార్లు మొదలైన వాహన రుణాలకు డిమాండు 12 శాతం పెరిగింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్‌లో వినాయక చవితితో మొదలై నవంబర్ వరకు కొనసాగే పండుగల సీజన్‌లో కార్యకలాపాలను సమర్ధమంతంగా నిర్వహించుకునేందుకు బీఎఫ్‌ఎస్‌ఐ (బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా) సంస్థలు మరింతగా దృష్టి పెడుతున్నాయి. ఆర్థిక సంస్థలు ఈ బిజీ వ్యవధిలో కస్టమర్లకు మెరుగైన సర్వీసులు అందించగలిగే, డిజిటల్ బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించగలిగే నైపుణ్యాలున్న సిబ్బందిని రిక్రూట్ చేసుకుంటున్నాయి. స్టాఫింగ్ సేవల సంస్థ టీమ్‌లీజ్ నివేదిక ప్రకారం బీఎఫ్‌ఎస్‌ఐ రంగంలో రిటైల్ రుణాలు, సూక్ష్మ రుణాల సంస్థలు (ఎంఎఫ్‌ఐ), పేమెంట్ సేవల విభాగాల్లో భారీగా ఉద్యోగావకాశాలు ఉంటున్నాయి. పండుగ సీజన్ దన్నుతో జూలై-నవంబర్ మధ్య కాలంలో ఈ విభాగాల్లో కొలువులు సంఖ్య 12,000 నుంచి 19,000కు పెరిగే అవకాశం ఉందని టీమ్‌లీజ్ పేర్కొంది. అందరినీ ఆర్థిక సేవల పరిధిలోకి తేవడం, చిన్న మొత్తాల్లో రుణాలివ్వడంపై మైక్రోఫైనాన్స్ ప్రధానంగా దృష్టి పెడుతుండటంతో ఎంఎఫ్‌ఐ సర్వీసులకు డిమాండ్ 25 శాతం పెరుగుతుందని తెలిపింది. అలాగే, పేమెంట్ సర్వీసుల్లో హైరింగ్ 41 శాతం పెరుగుతుందని, క్రెడిట్ కార్డుల విభాగంలో జాబ్ ఓపెనింగ్స్ 32 శాతం పెరుగుతాయని టీమ్‌లీజ్ వివరించింది.

**కొత్త నైపుణ్యాల్లో సిబ్బందికి శిక్షణ ..**

ఆర్థిక సేవల సంస్థలు కేవలం సిబ్బంది సంఖ్యను పెంచుకోవడమే కాకుండా బిజీ సీజన్‌లో మార్కెట్ డిమాండ్‌కి తగ్గ సేవలందించేలా ప్రస్తుత ఉద్యోగులకు కూడా కొత్త నైపుణ్యాల్లో శిక్షణనివ్వడంపైనా దృష్టి పెడుతున్నాయి. "ఎప్పుడైనా సరే పండుగ సీజన్‌లో బీఎఫ్‌ఎస్‌ఐపై అధిక ఒత్తిడి ఉంటుంది. అయితే, ఈ ఏడాది నిపుణులైన ఉద్యోగులకు డిమాండ్ అసాధారణంగా పెరిగింది. రిటైల్ రుణాల నుంచి పేమెంట్ సేవల వరకు ఈ పరిశ్రమలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మా డేటా ప్రకారం కంపెనీలు కూడా పరిస్థితులకు తగ్గట్లే స్పందిస్తున్నాయి. కీలకమైన ఈ సీజన్‌లో నిరంతరాయ సేవలు అందించేందుకు సిబ్బందిని పెంచుకుంటున్నాయి. అలాగే ఉద్యోగులకు కొత్త నైపుణ్యాల్లో శిక్షణ కల్పించడంపై దృష్టి పెడుతున్నాయి" అని టీమ్‌లీజ్ సర్వీసెస్ వీపీ కృష్ణేందు చటర్జీ తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.

ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

93934 46188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

ఎడిటోరియల్

4

మంగళవారం
29-10-2024

## ఎడిటోరియల్



# రాజకీయాల్లో హత్య ఉండవు.. ఆత్మహత్యలే ఉంటాయి

### ఇందుకు జగన్ జీవితమే ఉదాహరణ

### తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు

అమరావతి : రాజకీయాల్లో హత్యలు ఉండవని.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌సీఎల్‌టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయారన్నారు. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు, జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆస్తుల వివాదం కాదని.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని.. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశారంటూ మండిపడ్డారు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పదమన్నారు. షర్మిలకిచ్చిన రూ.200 కోట్లు జగన్‌కు ఎక్కడివని ప్రశ్నించారు. 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడంలేదని అడిగారు. గత నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్‌గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి అని నిలదీశారు. క్విడ్ ప్రో కో 1.0, క్విడ్ ప్రో కో 2.0 ప్రో కో కేసులన్నీ ఇప్పటికైనా ఒక కొలిక్కి తేవాలని.. ఒక ఆర్థిక నేరస్తుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేమిటని అన్నారు. 136 డిశ్చార్జి పిటిషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఆర్థిక ఉగ్రవాది ఇలా న్యాయవ్యవస్థకే కొరుకుడు పడని కొయ్యగా మారితే, దర్యాప్తు సంస్థలకే పెను సవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదమన్నారు. భారత శిక్షాస్మృతికే అవమానమన్నారు. "కుటుంబ యుద్ధం - అక్రమాస్తుల కోసం సిగపట్లు - జగన్ పొలిటికల్ సూసైడ్" అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే అనేక మంది వైసీపీని వీడుతున్నారని.. సురక్షిత ఆశ్రయం కోసం వేరే పార్టీల్లో చేరుతున్నారన్నారు. ఇక భవిష్యత్తులో జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటికలే అని.. అందుకే ఎవరికి వారు దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న ఆరాటంతో ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్‌గా పోటీబడి వైసీపీ నుంచి దూకేస్తున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సగం మునిగిపోయిన నావ, పూర్తిగా మునిగిపోకముందే అందరూ దూకేయడం బెటర్ అని ఉచిత సలహా ఇచ్చారు. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయమని.. పాత కేసులకు తోడు కొత్త కేసులు అనేకం ఆయన్ని మింగేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో జగన్‌తో ఉంటే అది ఆత్మహత్యాసదృశ్యమే అంటూ వ్యాఖ్యలు చేశారు. "కొడుకుగా తల్లిదండ్రులను మోసం చేశాడు. అన్నగా చెల్లెళ్లకు మోసం చేశాడు. పార్టీ పెట్టి నాయకులను, కార్యకర్తలను మోసం చేశాడు. అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడు" అంటూ మండిపడ్డారు.


# ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో మంత్రి లోకేశ్ బిజీబిజీ

### టెస్లా సీఎఫ్ఓతో భేటీ.. పెట్టుబడులపై సుదీర్ఘ చర్చ

అమరావతి, అక్టోబర్ 28 (ఆర్ఎన్ఎ) : పెట్టుబడల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పర్యటన సాగుతోంది. అమెరికాలోని ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో మంత్రి బిజీబిజీగా గడుపుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులపై వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలతో నిమగ్నమయ్యారు లోకేష్. రాష్ట్రానికి వీలైనన్ని పరిశ్రమలు తీసుకురావాలన్న లక్ష్యంతో లోకేష్ టూర్ కొనసాగుతోంది. టెస్లా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన లోకేష్.. టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో సమావేశమయ్యారు. ఈవీ రంగానికి అనంతపురం అనుకూలమైన ప్రదేశం పెట్టుబడులు పెట్టండి అంటూ టెస్లా కంపెనీని కోరారు. స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించాలని కోరారు. అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని చెప్పారు. దీనిపై టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజా సానుకూలంగా స్పందించారు. అలాగే రాస్ పెరోట్ జూనియర్‌తో ఏపీ మంత్రి భేటీ అయ్యారు. ఆపై డల్లాస్‌లో పెరోట్ గ్రూప్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తోనూ మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. కాగా.. టెస్లా కేంద్ర కార్యాలయ సందర్శన కోసం లోకేష్ ఆస్టిన్ చేరుకున్నారు.

# మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

**ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్ప..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు.**



దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి. అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్లవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రబుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు. ఎన్నికల సమయంలో మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శించారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి...ఆదాయం సమకూర్చుకోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభుత్వాల మనుగడకు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడింది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించు కోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమలయ్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు. మద్యం షాపులు గెలుచుకున్న వారు వచ్చే రెండేళ్లు నిర్వహణకు అనుమతి ఉంటుంది.

**(ఆధ్యాత్మిక చింతన)**

# సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

### ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు

### కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం

యుగాంతం గురించి బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది. స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు. శతాబ్దాలుగా ఈ ఆలయం విష్ణు భక్తులకు అతి ముఖ్యమైన ప్రదేశం. స్వామ్యనాధస్వామి ఆలయ నిర్మాణమే ఒక అద్భుతం సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్టు ఉదయం నుండి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయ నిర్మాణం జరగడం ఇక్కడ ప్రత్యేకత.

# అవినీతి సొమ్ము పంచుకోవడంలో అన్నచెల్లెల మధ్య విభేదాలు

### ఇందులో సీఎం చంద్రబాబుకు ఏంటీ సంబంధం టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు

అవినీతి సొమ్మును పంచుకోవటంలో అన్నా చెల్లెలు మధ్య వచ్చిన విభేదాలతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏం సంభంధమని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ నేరస్తుడు చార్లెస్ శోభరాజ్‌కు ఏ మాత్రం తీసిపోని జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి నేరమయ జీవితం ముగింపు కూడా అలానే ఉండబోతుందన్నారు. లక్షల కోట్ల ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టినందుకే 16 నెలలు జైల్లో జంటగా చిప్పకూడు తిన్న సంగతి జగన్ రెడ్డి, సాయిరెడ్డి మర్చిపోకూడదని కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. కాగా ఆస్తుల మీద ప్రేమతో రక్త సంబంధాన్ని, అనుబంధాలను మరిచిపోయారని తన సోదరుడు వైఎస్ జగన్‌పై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. నాలుగు గోడల మధ్య కూర్చొని పరిష్కరించుకోవాల్సిన కుటుంబ విషయాలను రోడ్డు మీదకు తీసుకు వచ్చారని ఆగ్రహించారు. అది చాలదన్నట్లుగా ఇప్పుడు కోర్టు వరకూ తీసుకువెళ్లారని విమర్శించారు. ఆస్తులు ఇచ్చేది లేదంటూ లేఖ రాయడంతోపాటు, తల్లిపైనా నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్టీ)లో జగన్ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన సోదరి షర్మిల గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. 'కుటుంబ కలహాలు మామూలే' అని జగన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. "కుటుంబాల్లో గొడవలు సాధారణమే అని జగన్ చెబుతున్నారు. కుటుంబ కలహాలు సామాన్యమేనంటూ తల్లిని, చెల్లిని కోర్టుకెందుకు ఈడ్చారు. ఇది సామాన్యమైన విషయం కాదు జగన్ సార్" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన అన్న జగన్మోహన్‌రెడ్డిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మళ్లీ విరుచుకుపడ్డారు. స్వప్రయోజనం కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన విషనాగుగా ఆయన్ను అభివర్ణించారు. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానికి కారణమైన కాంగ్రెస్, చంద్రబాబుతో షర్మిల చేతులు కలిపారని.. జగన్ మళ్లీ సీఎం కాకూడదని ఆమె కంకణం కట్టుకున్నారని ఎంపీ విజయసాయిరెడ్డి ఆదివారం చేసిన వ్యాఖ్యలపై ఆమె 'ఎక్స్'లో మండిపడ్డారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి చంద్రబాబే కారణమైతే.. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గాడిదలు కాశారా అని ఆయన్ను నిలదీశారు. 'జగన్ ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదు? దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయటపెట్టలేదు? దోషులను ఎందుకు శిక్షించలేదు? అనుమానం ఉండి.. ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఎందుకు ఒక్క ఎంక్వైరీ కూడా వేయలేదు? ఇది మీ చేతకానితనానికి నిదర్శనం కాదా' అని ధ్వజమెత్తారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదన్నారు. కాంగ్రెసను ఆయన రెండు సార్లు అధికారంలోకి తీసుకొచ్చారని.. బంగారు బాతును ఎవరూ చంపుకోరని.. సొంత కళ్లను ఎవరూ పొడుచుకోరని స్పష్టం చేశారు. వైఎస్ మరణం తర్వాత చార్జిషీటులో ఆయన పేరు చేర్పించింది జగన్ కాదా అని ప్రశ్నించారు. 'కేసుల నుంచి బయటపడేందుకు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి (సీనియర్ న్యాయవాది)తో కలసి ఈ కుట్ర చేయలేదా? కుట్ర చేయకపోతే జగన్ సీఎం అయిన వెంటనే అదనపు అడ్వకేట్ జనరల్ పదవి ఆయనకు ఎందుకిచ్చారు' అని దుయ్యబట్టారు. జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడినట్లు లేదని అన్నారు. 'ఇప్పటికీ అద్దంలో చూసుకున్నా.. బాబే కనిపిస్తున్నట్లుంది' అని ఎద్దేవాచేశారు.

# రోజుకు వేలల్లో - నెలకు లక్షల్లో - ఏడాదికి కోట్లల్లో దోపిడీ !

## స్టిక్కర్ పేరుతో విచ్చల విడిగా దోచుకుంటున.. గోపులాపూర్ "శ్రీ లక్ష్మీ నరసింహా వైన్స్

అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వైన్స్ ను సీజ్ చేయండి.. లైసెన్స్ రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ కి, జిల్లా ఎక్సైజ్ అధికారులకు పిర్యాదు.. క్వార్టర్ కు రూ.20, బీరుకు రూ.20, హాఫ్ కు రూ.40, ఫుల్లు కు రూ.80 చొప్పున దోపిడీ.

మామూళ్ల మత్తులో పట్టించుకోని అధికారులు !.. బుగ్గారం విడిసి, యండిసి ల న్యాయ పోరాటం







**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** యం.ఆర్.పి. కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ పేద ప్రజలను దోచుకుంటున్న గోపులాపూర్ లోని "శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ ( జె.టి.ఎల్. 042 )" ను సీజ్ చేయాలని బుగ్గారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ చుక్క గంగారెడ్డి విడిసి, ఎండిసి ల ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు. ఈ వైన్స్ ద్వారా మండలంలోని 11 గ్రామాలలో గల బెల్ట్ షాప్ లకు అక్రమంగా, నాణ్యత లేని నాసిరకం - కల్తీ మద్యంను, ఎంఆర్ పి కంటే అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి.మద్యం లైసెన్స్ రద్దు చేయాలని, లైసెన్స్ దారునిపై, లీజ్ కు తీసుకున్న మద్యం దలారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.స్టిక్కర్ పేరుతో విచ్చల విడిగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వైన్స్ యజమానులు బెల్ట్ షాపులకు హోల్ సేల్ ధరలకు మద్యం ఇవ్వాల్సింది పోయి వారికి ఎం.ఆర్.పి. కంటే అధిక ధరలకు అనగా క్వార్టర్ సీసాకు రూ.10, బీరు కు రూ.10, హాఫ్ సీసా కు రూ.20, ఫుల్లు సీసా మద్యం కు రూ.40 చొప్పున అధిక ధరలకు మద్యం ను - స్టిక్కర్ వేసి విక్రయిస్తున్నారని తెలిపారు.బెల్ట్ షాప్ ల వారు వారి లాభం కోసం క్వార్టర్ సీసాకు రూ.20, బీరు కు రూ.20, హాఫ్ కు రూ.40, ఫుల్లు కు రూ.80 చొప్పున అధిక ధరలతో మండల వ్యాప్తంగా మద్యం ప్రియులను దోచుకోవడం జరుగుతోందన్నారు.మండల వ్యాప్తంగా వైన్స్ యజమానులు, లీజు కు తీసుకున్న మద్యం దళారులు భారీ వాహనాలలో అధికారుల కంటే ఎక్కువ స్థాయిలో బెల్ట్ షాప్ ల వద్దకు వచ్చి ఆకస్మిక తనిఖీల పేరుతో సోదాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ సోదాల్లో ఆయా బెల్ట్ షాప్ లలో విక్రయిస్తున్న మద్యం సీసాలు మావేనా ....! కాదా....! అని నిర్దారించుకుంటూ ఒకవేళ ఎవరి వద్దనైనా ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం సీసాలు దొరికితే సంబంధిత అధికారులకు పట్టించి తగు చర్యలు కూడా తీసుకుంటామని బెదిరింపులకు, భయ భ్రాంతులకు, ఇతర విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బెల్టు షాప్ దారులు వాపోతున్నరు అనధికారికంగా ప్రైవేట్ వ్యక్తులు భారీ వాహనాలలో వచ్చి నిర్వహించే ఈ తనిఖీలతో ఆయా గ్రామాల ప్రజలు కూడా తీవ్ర భయాందోళనలకు గురి కావడం జరుగుతుందన్నారు. ఈ వైన్స్ ద్వారా లభించే మద్యం కు, ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం కు నాణ్యతలో చాలా తేడా ఉంటుందని, గోపులాపూర్ వైన్స్ లో లభించే మద్యం మొత్తం కల్తీగా, నాసి రకంగా ఉంటుందని మద్యం ప్రియులు వాపోతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు.

# పత్తి పంటకు తగిన మద్దతు ధర ప్రకటించాలి: జూలకంటి రంగారెడ్డి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పత్తి సి.సి.ఐ.కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, పత్తి పంట కు తగిన మద్దతు ధర కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో రైతులు నిల్వ చేసిన పత్తిని సోమవారం నాడు పరిశీలించి, రైతులతో మాట్లాడారు.పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక, దళారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పత్తి పంట ఈ సారి బాగా ఉన్నా,తేమ శాతం ఎక్కువగా ఉన్నదని,నల్ల మచ్చలు ఉన్నాయనే సాకులు చెప్పడం వల్ల దళారీలను ప్రోత్సహించినట్లుగా ఉందని విమర్శించారు.సి.సి.ఐ కొనుగోలు కేంద్రాల్లో కూడా కేంద్ర ప్రభుత్వం రూ,7521/బిలకు క్వింటాలుకు ధర కల్పిస్తుందని,అలా కాకుండా కనీసం క్వింటాలుకు రూ, పది వేల రూపాయలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో కాటన్ కంపెనీల యాజమాన్యం, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, సకాలంలో సి.సి.ఐ.కేంద్రాలను ఏర్పాటు చేస్తలేరని రైతులు వాపోతున్నారని, కలెక్టర్ స్పందించి రైతులకు సహకరించాలని కోరారు.సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ పత్తి పంట పండిస్తున్న కౌలు రైతులకు పెట్టిన పెట్టుబడులు వెల్లక మరింత అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి



శంకరయ్య, మల్లం మహేష్,మాజీ జడ్పీ టీ సీ మెంబర్ పామును గుళ్ళ అచ్చాలు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా నాయకులు అరూరి శ్రీను, మండల అధ్యక్షులు లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కత్తుల లింగస్వామి,బెలిజ మల్లయ్య,కురుపటి లింగయ్య, బెల్లంకొండ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా దుకాణాలు జననివాసాలకు దూరంగా నిర్వహించాలి

## బిజెపి నేత, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్



చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మరియు అనుమతులు లేకుండా జనవాసాలలో, రోడ్ల వెంట అక్రమంగా నిర్వహిస్తున్న బాణసంచా దుకాణాలపై పోలీస్ అధికారులు, అగ్నిమాపక నిరోధక (ఫైర్ సేఫ్టీ ) అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు తెలంగాణ మలిదశ సీనియర్ ఉద్యమ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం బాణసంచా దుకాణాలను జననివాసాలకు దూరంగా నిర్వహించాలని ఉన్నప్పటికీ చిట్యాల పట్టణ కేంద్రంలో అనుమతులు ఒక దగ్గర తీసుకొని దుకాణాలను జననివాసాల మధ్య, వ్యాపార సముదాల మధ్య, రోడ్ల వెంట నిర్వహిస్తున్నారని అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే.. ఆస్తి ప్రాణ నష్టాలు జరిగే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి శివారు ప్రాంతాల్లో నిర్వహించేలా చూడాలని డిమాండ్.దుకాణాల వ్యాపారు లు కూడా ప్రజల సంక్షేమార్గం వ్యాపారాలను గ్రామ శివారులో నిర్వహించాలని కోరారు.



# అవకాశ వాద,అరాచక రాజకీయాలు నియంత్రించే శక్తి కమ్యూనిస్టులకే ఉంది

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వట్టిమర్తి,వనిపాకల గ్రామాలలో సోమవారం నాడు జరిగిన సిపిఎం గ్రామ శాఖ మహాసభలకు ఆయన హాజరై మాట్లాడారు.చట్ట సభలలో కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు తక్కువగా ఉన్నందున ప్రజల తరఫున మాట్లాడే గొంతు వినిపించటక పోవడం వల్ల పేద, మధ్యతరగతి, రైతు, మహిళా,కార్మిక వర్గాల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు రాచకొండ శ్యాంసుందర్, గుడిసె లక్ష్మినారాయణ, మేడి పాపయ్య, గునగంటి కృష్ణయ్య, బూరుగు శ్రీను, కొంపల్లి రమేష్,సిరిపంగి యాదయ్య, నర్రా బిక్షం రెడ్డి,మిర్యాల నరేందర్, యాదయ్య,మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రా స్ట్రెంత్ క్యాలిస్తేనిక్స్ జిమ్ ను మాజీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ....

మాదాపూర్ క్రైమ్ మిర్రర్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రా స్ట్రెంత్ క్యాలిస్తేనిక్స్ జిమ్ ను మాజీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవితంలో, మానవుడి నిత్య జీవితంలో మానవుడికి శారీరక శ్రమ ఎంతో అవసరం అని , శారీరక శ్రమ తో పాటు మానసిక దృఢత్వం లభిస్తుంది అని , క్రీడలు మానసిక ఉల్లాసంను పెంపొందిస్తాయి అని , స్నేహ భావం పెంపొందుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. యాంత్రిక జీవనంలో ప్రజలకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయి అని ప్రతి ఒక్కరు ఏదో ఒక క్రీడను ఎంచుకొని ఉన్నత స్థితిలోకి రావాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు .విజేతలకు బహుమతులు ప్రధానం చేసి, అభినందనలు తెలియచేసారు. అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరిగినది అని నిర్వాహకులను ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, శివ, సాయి, శ్రీనివాస్ , కాజా , మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి...!!

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానయాక్...!!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజావాణిలో మొత్తం (119 ) దరఖాస్తులు రావడం జరిగిందని వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానయాక్ అన్నారు.వికారాబాద్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి భూ సమస్యలు,రైతు రుణ మాఫీ,ఇతర సమస్యలకు సంబంధించి వచ్చిన 119 ప్రజా వినతులు,ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్ స్వీకరించారు.స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు.వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్,ఆర్డిఓ వాసు చంద్ర,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలతో పనిచేయించడం నేరం




**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అదేశానుసారంగా ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని పాలంపేట గ్రామంలో మధ్యప్రదేశ్ కి చెందిన వలస కార్మికులు బాలలతో పని చేయిస్తున్నారనే సమాచారం మేరకు వాళ్ళు పని చేస్తున్న ప్రదేశాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు వలస కార్మికులకు అవగాహన కల్పించి, చిన్న పిల్లలతో పనిచేయించడం నేరమని, పిల్లలను పాఠశాలకు పంపించాలని అవగాహన కల్పించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నరేష్, సుమన్, స్వర్ణ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా దోగిపర్తి సంతోష్, యూత్ అధ్యక్షుడిగా రేగు అమరేందర్




**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నికలను దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించారు. నూతన కమిటీలో వలిగొండ మండల కేంద్రానికి చెందిన పట్టణ అధ్యక్షుడిగా దోగిపర్తి సంతోష్, యూత్ అధ్యక్షుడిగా రేగు అమరెందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్, అమరేందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సంఘం పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.

# ప్రజావాణి హా..అయితే మాకేంటి...!!

## ఐదు శాఖలు హాజరు సరే..మిగతా శాఖల అధికారులెక్కడ..??

## అధికారులే డుమ్మా కొడితే.. సమస్య పరిష్కారం ఎలా..?

## ప్రజావాణికి హాజరుకాని అధికారులపై చర్యలేవి..?

## ప్రజావాణికి అధికారులు హాజరు కాకా ఖాళీ కుచ్చిలు దర్శనం...!!

## వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఈ పరిస్థితి...!!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ లేదా మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపడుతూ వస్తుంది.ముఖ్యమైన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులే కరువుగా కనిపిస్తున్న పరిస్థితి.సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అనురాధ ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఐదంటే ఐదే శాఖల అధికారులు హాజరయ్యారు.హాజరైన శాఖలు మండల రెవిన్యూ అధికారిణి డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఎంపీడీఓ అనురాధ,ఎంపివో విజయ్ కుమార్, ఉపాధి హామీ ఏపివో లక్ష్మిదేవి,వెటర్నరీ అసిస్టెంట్ అధికారిణి కనకరాణి,ప్రణాళిక శాఖ ఎంపీఎస్ఓ బాలయ్య ఐదు శాఖల అధికారులు హాజరు కావడం విశేషం.మిగతా శాఖల అధికారులు మాత్రం ప్రజావాణి కార్యక్రమమా..? అయితే మాకేంటి.? మేమెందుకు హాజరు కావాలి..? అనే విధంగా వారు వ్యవహరిస్తున్నారని మండల ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ప్రతి సోమవారం ప్రజావాణికి అధికారులే కరువైతే ఇక ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని వాదనలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.నిబంధనల ప్రకారం ప్రతి శాఖ అధికారి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే విధంగా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.





## మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

### పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఏర్పుల పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న,2వ వార్డ్ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, కొసనం అశోక్, జిట్టా బిక్షం,సల్ల రాజు, రెముడాల నరసింహ, అమరోజు మదన్, రాంబాబు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా వెంకట్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం..



సంస్థాన్ నారాయణపుర్, అక్టోబర్ 28(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని వెంకం భావి తండా కు చెందిన పానుగోతు గోవర్ధన్(34) గత తొమ్మిది సంవత్సరాల క్రితం కొబ్బరికాయ చెట్టు పైనుండి పడి మంచానికే పరిమితం కావడం జరిగింది.గుత్తా వెంకట్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,డైరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి విషయాన్ని తెలుసుకుని వెంటనే వారి కుటుంబానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు,గుదే లింగస్వామి, చిలివేరు రమేష్,బర్ల వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి మండల అభివృద్ధికి పది కోట్లు

### సి. ఆర్. ఆర్ గ్రాంట్ కింద రోడ్ల నిర్మాణ పనులు



**క్రైమ్ మిర్రర్, పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ప్రభుత్వ భూమిని, నూతనంగా నిర్మించనున్న రోడ్డుకు సంబంధించిన రహదారిని అధికారులు మండల నాయకులతో కలిసి సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. మండలంలోని కీచులాట పల్లె నుండి మల్లాపూర్ జాతీయ రహదారి వరకు నూతన రోడ్డు నిర్మాణం కొరకు 8 కోట్ల 26 లక్షలు, ఏడు మాటలు పల్లె నుండి పెగడపల్లి వరకు నూతన రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు సి. ఆర్. ఆర్. గ్రాంట్ కింద నిధులను విడుదల చేయడం జరిగిందని, మొత్తంగా మండలానికి 10 కోట్ల రూపాయలు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, ప్రజలు కూడా రోడ్డు పనుల విషయంలో స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఇట్టి నిధులకు అదనంగా మరికొన్ని నిధులు అవసరం ఉన్నట్లయితే అధికారులు నా దృష్టికి తీసుకురావాలని, అదనంగా నిధులను మంజూరు చేయించే బాధ్యత తనదని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం బతికె పెల్లి, నంచర్ల, రాములపల్లి, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## భిక్షాటన చేస్తున్న వృద్ధ మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణి చేసిన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ...

**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (క్రైమ్ మిర్రర్):** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఉంటూ భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వృద్ధ మహిళలకు హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వారి సహకారంతో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ చేతులమీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని సంస్థ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ గౌడ్, నరసింహులు, మల్లీశ్వరి, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, అమూల్య, తదితరులు పాల్గొన్నారు.


## అనారోగ్యానికి గురైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి ని పరామర్శించిన ఇంచార్జ్ బండి రమేష్ ....



**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు. పుష్పరెడ్డికి ఇటీవల అనారోగ్యానికి గురై మోకాళ్ళకు ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్నారు. బండి రమేష్ బాల నగర్ లోని ఆమె నివాసంలో సోమవారం కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో యధావిధిగా చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, దినేష్ కుమార్, శ్రీకాంత్ పటేల్, యుగంధర్ ,అస్లాం, అరుణ్, నయీమ్ , కిట్టు, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ధన్వంతరి స్వామీ విగ్రహ ప్రతిష్ట స్వామీ వారి సామూహిక కళ్యాణం లో

## పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి...



**కూకట్ పల్లి, అక్టోబర్ 28(క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ శ్రీ సాయి నాగేంద్రాలయములో శ్రీ ధన్వంతరి స్వామీ వారి విగ్రహ ప్రతిష్ట స్వామీ వారి సామూహిక కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ నిర్మాణ కార్యక్రమాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంబటి సునీల్, దేవాలయ నిర్మాణం విగ్రహ దాత పి.త్రికోటేశ్వర రావు తోపాటు నాయకులు మందడి సుధాకర్ రెడ్డి,బొట్టు విష్ణు, దేవులపల్లి కృష్ణామూర్తి, వెంకటేశ్వర్లు, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, బాజని నాగేందర్ గౌడ్,ప్రేమ్ కుమార్, యం.సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.






## రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చు: మల్కాజ్ గిరి డిసిపి పివి పద్మజ

**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి :** రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చు అని మల్కాజ్గిరి జోన్ డిసిపి పి వీ పద్మజా పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం లయన్స్ క్లబ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ మరియు సన్ సీడ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేరేడుమెట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం మరియు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి మహేష్ కుమార్ గౌడ్, నేరేడ్మెట్ సిఐ పి సందీప్ కుమార్, ఎస్సై చంద్రశేఖర్, సైదులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా లైన్స్ క్లబ్ తరఫున నుండి లయన్ సురేష్ కుమార్ , లయన్ జ్యోతిర్మాయ చారి , లయన్స్ క్లబ్ ఇతర సభ్యులు మరియు , డెంటల్ డాక్టర్ హేమత్ మరియు అతని సిబ్బంది, సన్ సీడ్ హాస్పిటల్ డాక్టర్ అన్వేష్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు. రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందికి మరియు సామాన్య ప్రజానీకానికి డిసిపి పద్మజ ప్రశంసా పత్రాలు అందజేశారు.

## కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై అవగాహన




**వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్:** మండలంలోని పేరూరు గ్రామంలోగల ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలపై కాఫెడ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రధానోపాధ్యాయుడు వి.నారాయణ పాల్గొని మాట్లాడుతూ పిల్లల హక్కులు గురించి, పిల్లల పార్లమెంట్ యొక్క ఉపయోగాల గురించి తెలియచేసారు. అనంతరం సంస్థ వాజేడు మండల కోఆర్డినేటర్ జి.కామేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచిగా చదువుకొని జ్ఞానం పెంచుకోవాలని, విద్యార్థులు పార్లమెంట్ లో ఉన్న పదవుల ద్వారా మీలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, కష్టపడి చదువుకుంటేనే పెద్దయ్యాక మంచి ఉద్యోగాలలో స్థిరపడతారని పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి.హనుమంత్, యానిమేటర్ లు కీసరి ప్రసాద్, పొడెం స్వరూప, సిహెచ్ భాస్కర్, సిహెచ్.రమాదేవి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమంత బాటలో శ్రుతిహాసన్?

సినిమా రంగంలో అనుకున్నవన్నీ జరగవు. కొన్నిసార్లు ఊహించనవీ జరుగుతాయి. అలా టాప్ హీరోయిన్‌గా వెలిగిపోతున్న నటి సమంత కెరీర్ ఒక్కసారిగా సమస్యల్లోకి నెట్టబడింది. భర్త నాగచైతన్య నుంచి విడిపోవడం, అదే సమయంలో మయోసైటీస్ అనే అరుదైన వ్యాధికి గురయ్యారు. దీంతో సినిమాలకు దూరం అయ్యారు. ఆ వ్యాధి నుంచి బయట పడటానికి చాలా ప్రయత్నాలు చేశారు. పలు రకాల వైద్యం, యోగాలు, ధ్యానాలు చేశారు. మొత్తం మీద వ్యాధి నుంచి బయట పడ్డారు. అయితే ఇంకా నటనకు సిద్ధం కాలేదు. కారణం వచ్చిన చిత్రాలు వెనక్కి పోవడమేనని సమాచారం. మలయాళంలో మమ్ముట్టికి జంటగా నటించే అవకాశం వచ్చిందన్నారు. సొంతంగా చిత్ర నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. వీటిలో ఏవీ జరగలేదు. అలాగే చైన్నై లవ్‌స్టోరీ అనే ఆంగ్ల చిత్రంలో నటించనున్నట్లు వార్తలు వెలువడ్డాయి. కారణాలేమైనా ఆ చిత్రం కూడా చేజారిపోయింది. అయితే ఆ చిత్రంలో నటించే అవకాశాన్ని నటి శృతిహాసన్ చేజిక్కించుకున్నారనే ప్రచారం జరిగింది. అయితే తాజాగా ఈమె కూడా ఆ చిత్రం నుంచి వైదొలగినట్లు సమాచారం. శృతిహాసన్ అంగీకరించి, వైదొలగడం అనేది ఇది రెండోసారి. ఈమె ఇప్పటికే తెలుగు చిత్రం డెకాయిట్ లవ్‌స్టోరీ అనే చిత్రం నుంచి వైదొలగారు. టాలీవుడ్ నటుడు అడవి శేషు హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో నటి శృతిహాసన్ నటించడానికి అంగీకరించారు. ఈ చిత్ర టీజర్ కూడా విడుదలై మంచి ఆదరణ పొందింది. అలాంటి సమయంలో కారణాలేమైన శృతిహాసన్ ఆ చిత్రం నుంచి వైదొలిగారు. తాజాగా ఆంగ్ల చిత్రం చైన్నై లవ్‌స్టోరీ నుంచి వైదొలిగినట్లు ప్రచారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వీటన్నింటికీ కారణం ఆమె నటిస్తున్న కూలీ చిత్రమేనా? అంటే అవుననే సమాధానమే కోలీవుడ్ వర్గాల నుంచి వస్తోంది. రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం కూలీ. లోకేశ్ కనకరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే తొలి షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఆ తరువాత రజనీకాంత్ అస్వస్థతకు గురి కావడంతో షూటింగ్ వాయిదా పడింది. కాగా ఈ చిత్రంలో నటి శృతిహాసన్ రజనీకాంత్‌కు కూతురిగా నటిస్తున్నట్లు సమాచారం. కాగా కాల్‌షీట్స్ సమస్య కారణంగానే ఆమె చైన్నై లవ్‌స్టోరీ చిత్రం నుంచి వైదొలగినట్లు ప్రచారం జరుగుతోంది.





# చుట్టమల్లే వీడియో సాంగ్.. రొమాంటిక్ మెలోడీకి మతి పోవాల్సిందే!



జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమాలో బ్లాక్‌బస్టర్ అయిన సాంగ్స్‌లో చుట్టమల్లే పాట ముందు వరుసలో ఉంటుంది. ఈ పాటకు థియేటర్లు సైతం ఊ కొడుతూ ఊగిపోయాయి. అంతలా యూత్‌ను పిచ్చెక్కించిన ఈ పాట ఫుల్ వీడియోను శనివారం రిలీజ్ చేశారు. విడుదలైన నిమిషాల్లోనే మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ పాటలో తారక్, జాన్వీ కపూర్‌ల కెమిస్ట్రీ అదిరిపోయింది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటకు రామజోగయ్యశాస్త్రి లిరిక్స్ అందించాడు. శిల్పరావు గాత్రం ఈ రొమాంటిక్ మెలోడీని మరో లెవల్‌కు తీసుకెళ్లింది. దేవర సినిమా విషయానికి వస్తే సెప్టెంబర్ 27న విడుదలైన ఈ మూవీ రూ.500 కోట్లకు పైగా వసూలు చేసింది. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ .కె నిర్మించారు.




# కేజీఎఫ్‌కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది

శ్రీ మురళి హీరోగా డా. సూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బఘీర'. ఇందులో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించారు. హెూంబలే ఫిలింస్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31 విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రదర్శకుడు డా. సూరి మాట్లాడుతూ%-% "ప్రశాంత్ నీల్‌గారి 'కేజీఎఫ్, సలార్' చిత్రాల రైటింగ్ విభాగంలో నేనూ ఉన్నాను. శ్రీ మురళిగారితో నేను ఒక సినిమా చేద్దామనుకున్నప్పుడు కథ కుదర్లేదు. అప్పుడు తన దగ్గర కథ ఉందని ప్రశాంత్ నీల్‌గారు చెప్పడంతో 'బఘీర' చిత్రం ప్రారంభమైంది. సూపర్ హీరో అవ్వాలనుకున్న ఓ కుర్రాడి కథే ఈ చిత్రం. ఈ సినిమా అవుట్‌పుట్ చూసి ప్రశాంత్ నీల్‌గారు హ్యాపీ ఫీలయ్యారు. శ్రీ మురళి బాగా నటించారు. 'బఘీర'ను 'కేజీఎఫ్'తో ?ోల్చి మాట్లాడుతున్నారు. 'బఘీర' సినిమా 'కేజీఎఫ్' టోన్‌లో ఉండదు. 'కేజీఎఫ్' చరిత్రలాంటి సినిమా. ఈ సినిమాకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది" అన్నారు. ఇంకా మాట్లాడుతూ%-% "పన్నెండేళ్ల క్రితం యశ్‌తో ఓ సినిమా చేశాను ('లక్కీ'). ఆ తర్వాత యశ్‌తో ట్రావెల్ అయ్యాను. యశ్ కథలను నేనే వినేవాడిని. అయితే యశ్‌తో నేను అనుకున్న సినిమా వర్కౌట్ కాలేదు. ఆ తర్వాత 'కేజీఎఫ్' వల్ల యశ్‌కు చాలా సమయం పట్టింది. దీంతో నేను శ్రీ మురళితో 'బఘీర' చేశాను" అని తెలి?రు.



# బాలీవుడ్‌లో మరో కాంట్రవర్సీ మూవీ

నిజజీవిత సంఘటనలు, వివాదాలపై హిందీలో ఎప్పటికప్పుడు సినిమాలు వస్తూనే ఉంటాయి. 'ద కశ్మీర్ ఫైల్స్', 'ద కేరళ స్టోరీ' చిత్రాలు అలాంటివే అని చెప్పొచ్చు. థియేటర్లలో రిలీజ్ అయినప్పుడు, మళ్లీ ఓటీటీలోకి ఈ మూవీస్ వచ్చిన టైంలో రచ్చ రచ్చ జరిగింది. ఇప్పుడు మరో కాంట్రవర్సీ కాన్సెప్ట్‌తో తీసిన చిత్రం ఒకటి విడుదలకు సిద్ధమైంది. తాజాగా టీజర్ రిలీజ్ చేయడంతో వార్తల్లో నిలిచింది. 2002లో గుజరాత్‌లోని గోద్రాలో అల్లర్లు జరిగాయి. సబర్మతి ఎక్స్‌ప్రెస్‌ని దుండగులు దహనం చేశారు. ఈ వివాదం చాలా ఏళ్ల పాటు కోర్టులో నడిచింది. ఇప్పుడు ఈ కాన్సెప్ట్‌పై సినిమా అంటే సాహసమనే చెప్పాలి. టీజర్ మంచి ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. '12%ష్త్ర% ఫెయిల్' విక్రాంత్ మస్సే, రాశీఖన్నా ఇందులో లీడ్ రోల్స్ చేశారు.





# కృష్ణగిరిలో ఏం జరిగింది?

'నా గత చిత్రాలు కొన్నింటిలో కంటెంట్ పరంగా తప్పులు జరిగాయి. అలాంటివి రిపీట్ కాకుండా ఈ సినిమాను జాగ్రత్తగా తీశాం. ఇందులో అనవసరపు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండవు. ట్కక్లైమాక్స్ ఘట్టాలు ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి' అన్నారు హీరో కిరణ్ అబ్బవరం. ఆయన నటించిన తాజా చిత్రం 'క' ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌కు సుజీత్, సందీప్ దర్శకత్వం వహించారు. శనివారం ట్రైలర్‌ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. ఈ సినిమాలో తాను పోషించిన వాసుదేవ్ పాత్రలో గ్రేషేడ్స్ కూడా కనిపిస్తాయని చెప్పారు. బీ, సీ సెంటర్ల ప్రేక్షకులే లక్ష్యంగా ఈ సినిమా తీశానని, 80వ దశకాన్ని ప్రతిబింబించేలా ప్రతీ సన్నివేశాన్ని అద్భుతంగా డిజైన్ చేశామని, కృష్ణగిరి అనే గ్రామంలో చోటుసుకునే అనూహ్య సంఘటనలు ప్రేక్షకుల్ని థ్రిల్‌కి గురిచేస్తాయని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: విశ్వాస్ డానియేల్, సతీష్ రెడ్డి మాసం, సంగీతం: సామ్ సీఎస్.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.